త్రిపుర సంఘీభావ నిధికి విశేష స్పందన

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

త్రిపురలో వామపక్ష ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలపై బిజెపి తీవ్రమైన నిర్బంధానికి పాల్పడి దుర్మార్గమైన చర్యలకు పూనుకుంటుంది. ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన నేపథ్యంలో సర్వస్వం కోల్పోయిన వారిని ఆదుకునేందుకు దేశవ్యాప్తంగా సిఐటియు విరాళాలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బుధవారం తిరుపతి ప్రగతి నగర్ లో సంఘీభావ నిధిని వసూలు చేశారు. ప్రజల నుండి విశేషమైన స్పందన ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్ లక్ష్మి పేర్కొన్నారు.

రూ. 50, 100 స్టాంపులు 'ప్రియం'

కృత్రిమ కొరత సృష్టిస్తున్న అమ్మకందారులు
రూ.50 స్టాంపు 150కి విక్రయం

ప్రజాశక్తి- తిరుపతి

తిరుపతి జిల్లాలో స్టాంపు పత్రాల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు కృత్రిమ కొరతను సృష్టించి స్టాంపు పేపర్ల వెండర్లు వీటిని రెట్టింపు ధర లకు విక్రయిస్తున్నారు. తిరుపతి బాలాజీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట రూ.50 విలువ గల స్టాంపు పేపర్లను రూ.150 చొప్పున విక్రయిస్తున్నారు. ఆస్తుల రిజిస్ట్రేషన్తో పాటు వివిధ రకాల దరఖాస్తులకు, న్యాయస్థానంలో కేసు దాఖలు మొదలు అన్నింటికీ స్టాంపు పత్రాల అవసరం ఉంది. రిజిస్ట్రేషన్ శాఖలో రుసుములు చెల్లించేందుకు ఆన్లైన్ చెల్లింపుల ద్వారానే తీసు కొంటుంది. దీనికి చలానా బ్యాంకులో చెల్లిస్తున్నారు. ఆస్తులు, ఇతర లావాదేవీలు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో మొదటి పేజీ మాత్రం స్టాంపు పేపరుపై ముద్రిస్తున్నారు. దీనికి రూ.50 లేదా రూ.100 ముఖ విలువ కలిగిన పత్రాన్ని వినియోగిస్తారు. మిగిలిన రుసుములు చలానా రూపంలో చెల్లిస్తున్నారు. ఇతర లావాదేవీల్లో ఎక్కువగా అఫడవిట్ లో స్టాంపు పత్రాలను వినియోగిస్తున్నారు. రూ.10, రూ.20, రూ. 50, రూ.100 డినామినేషన్ ఉన్న పత్రాలు సరఫరా అవు తున్నాయి. రూ.500 తక్కువగా వస్తున్నాయి. వీటిని పెద్దగా వినియోగించడం లేదు. విద్యార్థులు తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసే ప్రతి అంశానికి అఫిడవిట్ అడుగుతున్నారు. కుల, నివాస, ఆదాయ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ లాంటి ధ్రువీకరణలకు నోటరీ గుర్తింపు ఉన్న న్యాయవాదితో అఫడవిట్ దాఖలు చేయాల్సి ఉంటుంది. దీనికి రూ.10 లేదా రూ.50 విలువ గల స్టాంపు పత్రం మీద ఇవ్వాల్సి ఉంది. వాటికి రూ.300 నుంచి 450 వరకు వసూలు చేస్తున్నారు. కేవలం స్టాంపు పత్రానికే రూ.150 అవుతోంది. మిగిలిన వ్యయం టైపిస్టు, న్యాయవాది ఖర్చుల కింద తీసుకుంటున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని కత్రిమ కొరత సష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

నిబంధనలు పాటించని విక్రయందారులు

జిల్లాకు స్టాంపు పత్రాలు నాసిక్ నుంచి సరఫరా అవుతున్నాయి. అక్కడ ప్రభుత్వ ప్రింటింగ్ ముద్రణాలయంలో అత్యంత భద్రత మధ్య వీటిని ముద్రిస్తారు. జిల్లా రిజిస్ట్రార్ (ఇండెంట్) నివేదన మేరకు సరఫరా అవుతాయి. ఆయా రిజిస్ట్రార్ పరిధిలోని లైసెన్సు ఉన్న వెండర్లకు ఇవి సరఫరా చేస్తారు. వారు నూటికి 5శాతం కమీషన్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. అంటే రూ.100 విలువగల పత్రాన్ని రూ.105కు మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. ఈ నిబంధనను ఎవరూ పాటించడం లేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నెలకు దాదాపు రూ.100కోట్ల విలువైన పత్రాలు సరఫరా అవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. లైసెన్సు ఉన్న స్టాంపు వెండర్ల నుంచి వీటిని తిరిగి టైపిస్టులు, దస్తావేజు లేఖరులు కొనుగోలు చేసి విక్రయిస్తుంటారు. అయితే ప్రస్తుతం లైసెన్సు లేకుండానే యధేచ్చగా తిరుపతి బాలాజీ సబ్రిజిస్ట్రార్, ఎంఆర్ పల్లిలోని రూరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట యధేచ్చగా అమ్మకాలు సాగిస్తుండటం గమనార్హం. రిజిస్ట్రేషన్ల విలువ కాకుండా ఇతర అవసరాలకు అఫడవిట్ల రూపంలో వినియోగించే స్టాంపు పత్రాలు ఎక్కువ. కనీసం రెట్టింపు ధరకు విక్రయించినా జిల్లాలో నెలకు రూ.50 కోట్ల భారం క్రయదారులపై పడుతోంది. ప్రస్తుతం రూ.100 విలువగల పత్రాలు లభ్యం కావడం లేదు. రూ.10, రూ.20 మాత్రమే ఉన్నట్లు తెలిసింది. ఇటీవల డాక్యుమెంటు రైటర్లు స్టాంపు పత్రాల కొరత ఉందని తాము ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే నాసిక్ నుంచి రూ 100, రూ 50 పత్రాలు అవరమైనన్ని జిల్లాకు రానున్నట్లు పేరు చెప్పడానికి నిరాకరించిన ఓ రిజిస్ట్రార్ పేర్కొనడం గమనార్హం.

సమస్యలు పరిష్కరించకుంటే...
సమ్మెను ఉధృతం చేస్తాం..!
పారిశుధ్య కార్మికుల హెచ్చరిక

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు)రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం హెచ్చరించారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్నది 'ఆకలి' పోరాటమన్నారు. బుధవారం నుంచి పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. ఈ సందర్భంగా కె.నాగభూషణం మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యల గురించి పురపాలక కమిషనర్, ఆర్డీవోలతో చర్చించామని, వెంటనే పరిష్కరిస్తామని చెప్పారని, అయితే నెలలు గడిచినా పట్టించుకోలేదన్నారు. ముఖ్యంగా జగన్ ప్రభుత్వంలో ఆప్కాస్ విధానాన్ని తెచ్చి మున్సిపల్ కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలకు తొలగించి, వారి కుటుంబంలోని వారసులకు ఉద్యోగం కల్పించకుండా వీధులపాలయ్యే పరిస్థితికి కారణమయ్యిందన్నారు. అనారోగ్యంతో చనిపోతే వారి కుటుంబంలోని వారికి ఉపాధి కల్పించాల్సింది పోయి, ఇఎస్ఐ, పిఎఫ్, డెత్ బెనిఫిట్స్ ఇవ్వకుండా అధికారులు ఆయా కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారన్నారు. గూడూరు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులు పనిచేయాలంటే తమ చేతి డబ్బులతోనే పనిముట్లు కొనుక్కోవాలన్నారు. రెగ్యులర్గా పనిచేస్తున్న కార్మికులకు రెండేళ్ల సరెండర్ లీవ్ బకాయిలు ఇవ్వలేదన్నారు. మూడేళ్లుగా కార్మికులకు ఇవ్వాల్సిన రక్షణ పరికరాలు, యూనీఫాం, సబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు, గ్లౌజులు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి పారిశుధ్య కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బి.గోపీనాథ్, నాయకులు జోగి శివకుమార్, బివ రమణయ్య, పామంజి మణి, అడపాల ప్రసాద్, ఎస్.సురేష్, చంద్రయ్య, ఎంబెటి చంద్రయ్య, కాలేషా, శశి, పెంచల ప్రసాద్, మహేంద్ర, మురళి, రాఘవయ్య, మణి, రమేష్, సంపూర్ణమ్మ, పెంచలమ్మ పాల్గొన్నారు.

నేడు శ్రీకాళహస్తిలో వామపక్షాల 'ప్రచారభేరి' సభ

హాజరు కానున్న సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

'మతోన్మాద బీజేపీని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో ముందుకు సాగుతున్న వామపక్షాల ప్రచారభేరి సభ శ్రీకాళహస్తిలో గురువారం జరగనుందని సిపిఐ, సిపిఎం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ఛార్జిలు జనమాల గురవయ్య, అంగేరిపుల్లయ్యలు మీడియాకు తెలిపారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించనున్న బహిరంగ సభకు ఆ పార్టీల రాష్ట్ర కార్యదర్శులు రామకష్ణ, వి శ్రీనివాసరావు హాజరుకానున్నారనీ, నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి పాలనలో దేశం ప్రమాదంలో పడిందన్నారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు తెగనమ్ముతోందన్నారు. మోడీ ప్రజావ్యతిరేక విధానాల వల్ల దేశంలో నిరుద్యోగం, ఆకలి, ఆర్థికమాంద్యం తారాస్థాయికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారమే లక్ష్యంగా మతోన్మాదాన్ని ప్రేరేపిస్తున్న బిజెపి ఏకంగా రాజ్యాంగంలోకి చొరబడి నిమ్నజాతుల హక్కులను కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచారభేరి, పాదయాత్రలు చేపడుతున్నామని వివరించారు. విలేకరుల సమావేశంలో నాయకులు గంధం మణి, కత్తి ధర్మయ్య, కుమార్, హరి, గోపి తదితరులు పాల్గొన్నారు. వరదయ్యపాళెంలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి.మురళి మాట్లాడుతూ గురువారం శ్రీకాళహస్తిలో జరిగే సభను జయప్రదం చేయాలని ఇంటింటికి కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రమేష్, ఎం.రమణయ్య, నాగరాజు, ధనంజయులు, బుర్ర చంద్రశేఖర్, సిద్దులయ్య, తరుణ్కుమార్, కత్తిరవి పాల్గొన్నారు. గూడూరులో జోగిశివకుమార్ ఆధ్వర్యంలో ఐదో రోజు ఇందిరానగర్, గాంధీనగర్, సుందరయ్యకాలనీ మీదుగా సాగింది.

సభను జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

సచివాలయ సేవల్లో అలసత్వం వద్దు : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సచివాలయాల్లో ప్రజలకు సేవలు అందించే విషయంలో అలసత్వం వహించరాదని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్లోని 1, 2 సచివాలయాలను కార్పొరేటర్ ఉమాఅజయ్తో కలిసి బుధవారం పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి కమిషనర్ సూచనలు జారీ చేస్తూ సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించి అర్హులైన వారికి పథకాలు అందేలా చూడాలన్నారు. శానిటేషన్ చక్కగా నిర్వహిస్తే యూజర్ చార్జీలు ప్రజలు చెల్లిస్తారనే విషయాన్ని గుర్తెరిగి పనిచేయాలన్నారు. యూజర్ చార్జీలు సక్రమంగా వసూలు చేయాలన్నారు. 2వ డివిజన్లో నిర్మితమవుతున్న కొరమేనుగుంట, అంకురా మాస్టర్ ప్లాన్ రోడ్ల పరిస్థితిపై ప్లానింగ్ సెక్రటరీలకు సూచనలు చేస్తూ పనులు పూర్తిచేసేందుకు పని చేయాలన్నారు. సచివాలయాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలని, అందరూ యూనిఫామ్తో విధులు నిర్వహించాలన్నారు. చెత్తసేకరణ బండి మూడు రోజులుగా రావడం లేదని కార్పొరేటర్ ఉమాఅజయ్ తెలపడంతో, సచివాలయ సిబ్బంది జవాబిస్తూ రిపేరులో వుందనడంతో కమిషనర్ స్పందిస్తూ రిపేర్లో వుంటె మరో వాహనం తెప్పించుకునే పనులు చేయాలన్నారు. చెత్తసేకరణ వాహనం క్రమం తప్పకుండా వచ్చేలా నిత్యం పర్యవేక్షణ వుండాలన్నారు. సచివాలయాల్లో ఏమన్నా సమస్యలుంటె తన దష్టికి వెంటనే తీసుకురావలని కమిషనర్ హరిత స్పష్టం చేసారు.

జగనన్నకే మన అండ

డిప్యూటీ మేయర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల గుండెల్లో నిలిచిన జగనన్నకు మనమందరం అండగా నిలవాలని కోరుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్రెడ్డి అన్నారు. తిరుపతిలోని 3, 21 డివిజన్లలో ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్దిదారులను వారి ఇండ్ల వద్దకే నేరుగా వెళ్లి వారితో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈశ్వరి, ఆరణి సంధ్య, మునిరామిరెడ్డి, కుమార్, అనీల్, డిష్చంద్ర పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - వాకాడు

పిఆర్సి పెండింగ్ బిల్స్ ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలన్న దీర్ఘకాలిక డిమాండ్ల సాధనకై ఎపి జేఏసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు రెవెన్యూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో బుధవారం నిరసన తెలిపారు. తహశీల్దార్ నరసింహారావు ఉద్యోగసంఘాల నేతల నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, సీనియర్ సహాయకులు సుధ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సెల్వరాజ్, విఆర్ఒలు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తాను అధికారంలోకి వస్తే విదేశాల్లో దాచిన సొమ్మును తిరిగి తెప్పిస్తానని, ప్రతి భారతీయుని అకౌంట్లోకి 15 లక్షలు వేస్తానని నమ్మబలికిన మోడీ నమ్మకద్రోహం చేశాడు. అకౌంట్లో డబ్బు వేయకపోతే వేయకపోయాడు మన జేబుల్లోంచి డబ్బును లాగేసుకుంటున్నాడు.. మోడీ పాలనలో 78సార్లు పెట్రోల్, 76సార్లు డీజిల్ ధరలను అమాంతం పెంచేశారు. గ్యాస్ను 200 శాతం అటకెక్కించేశారు. పెట్రోల్ ధర రూపాయి పెరిగిందంటే..ఆ ప్రభావం సామాన్యుని కుటుంబంలో వెయ్యి రూపాయలుగా ఉంటుంది.. ఈ వెయ్యి రూపాయల లోటుని పూడ్చుకోడానికి ఇంట్లో కుటుంబ పెద్ద చేసే కసరత్తు పెద్ద యుద్ధమే.

2014, మేలో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చే సమయానికి ఏపీలో లీటర్ పెట్రోల్ ధర 71.44గా ఉంది. లీటర్ డీజిల్ రూ.56.71 మాత్రమే. అపుడు క్రూడ్ ఆయిల్ ధర బ్యారల్ రూ.105.71గా ఉంది. అధికారంలోకి వచ్చిన తరువాత ఆయిల్ కంపెనీల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుకోవచ్చని జీవోను సైతం ఇచ్చారు. ఇంకేముంది కార్పొరేట్ శక్తులు అర్ధరాత్రుల్లో చుక్కలు చూపిస్తున్నారు. ఇపుడు దేశంలో క్రూడాయిల్ బ్యారల్ ధర రూ.86.21గా ఉంది. కానీ తిరుపతిలో ధరలు మాత్రం పెట్రోల్ లీటర్ రూ.111.96, డీజిల్ లీటర్ రూ.102.64గా ఉంది. క్రూడాయిల్ బ్యారల్ ధర దాదాపు 20 రూపాయలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం చుక్కల్లోనే ఉండటం గమనార్హం. వంటగ్యాస్ ధర మోడీ అధికారంలోకి వచ్చిన 2014లో 14.5 కిలోల సిలిండర్ ధర 400 రూపాయలు ఉండేది. ప్రస్తుతం డెలివరీ బాయ్ ఛార్జీలతో సహా రూ.1200 ఉంది. పెట్రోల్, డీజిల్ను జీఎస్టి పరిధిలోకి తీసుకురావాలని వామపక్షాలు, ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. జీఎస్టి పరిధిలోకి తెస్తే వ్యాట్, ఎక్సైజ్ డ్యూటీ, ఇతరత్రా పన్నులు వేయాల్సిన పని ఉండదు. దేశవ్యాప్తంగా ఒకే ధర ఉంటుంది.

జీతం బండికే సరిపోతోంది

టి.హేమంత్కుమార్, తెల్లగుండ్లపల్లి,చిత్తూరు జిల్లా

నేను డిఎస్సి పూర్తి చేశాను. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాను. కుటుంబాన్ని పోషించుకునేందుకు మా గ్రామానికి సమీపాన ఉన్న నగరంలో ఓ ప్రయివేట్ స్కూల్లో టీచర్గా పని చేస్తున్నాను. నెలకు 13వేల జీతం ఇస్తున్నారు. మా గ్రామం నుంచి స్కూల్కు వెళ్లాలంటే 32 కిలోమీటర్లు. బస్సు సౌకర్యం ఉన్నా అరకొరే. విధిలేకే సెకెండ్హ్యాండ్లో స్కూటర్ తీసుకున్నాను. దానికి పెట్రోల్ ఖర్చే నెలకు 5వేలకుపైగా అవుతోంది. ఏడెనిమిది వేలతో కాపురాన్ని ఎలా సాకేది.

వాహన 'వైరాగ్యం'

జబర్దస్త్ వేణు దర్శకత్వం వహించి నటించిన 'బలగం' సినిమా ఆద్యంతం 'కాకి' చుట్టూ నడిచింది.. అలాగే మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యుడి జీవితం 'పెట్రో' భారాల చుట్టూ గిర్రున తిరుగుతోంది. వాహనం నడవాలంటే పెట్రోల్ కావాల్సిందే. ట్యాంక్ నిండాలంటే జేబులో వెయ్యి రూపాయల నోట్ తీయాల్సిందే. దీంతో రూ.50కో, 100కో పెట్రోల్ పట్టించి చూసిచూసి, కుదిపి కుదిపి వాహనాన్ని నడిపే పరిస్థితి. జేబులో డబ్బులు లేనపుడల్లా 'నడకే' ఆరోగ్యమని సర్దుకుపోయే పరిస్థితి. నిత్యావసరాల్లోనూ పొదుపు చర్యలు పాటిస్తూ సామాన్యుడిలో 'పిసినారితనం' బయటకొస్తోందనడంలో ఆశ్చర్యం లేదు. అంతేకాదు ఒక్కోసారి వాహనమంటే 'వైరాగ్యం' పుట్టుకొస్తుంది మరి.

సంపాదనలో సగం పెట్రోల్కే : కలకట సంతోష్, రత్నగిరి, ఐరాల

నేను ఓ ఫోటోగ్రాఫర్. ఏదైనా కార్యాలయాలకు పార్టీ మాట్లాడుకుని ఫోటోలు, వీడియోలు తీస్తుంటాను. మారుమూల పల్లెలకు సైతం ఆర్డర్లు వస్తుంటాయి. వేలకు వేలు ఖర్చుపెట్టి కెమెరాలు అద్దెకు తీసుకుంటాం. పైగా కార్యాక్రమాలకు సమయానికి హాజరయ్యేందుకు స్కూటరే దిక్కు. కార్యక్రమాలకు వెళ్లేందుకు, ఆర్డర్లు తీసుకునేందుకు, ఫోటోలు చెక్చేసేందుకు, వీడియో విజువల్స్కు, ల్యాబ్కు ఇలా ఒక కార్యక్రమానికి 10సార్లుపైగా తిరగాల్సిన పరిస్థితి. సంపాదనలో సగం పెట్రోల్కే ఖర్చవుతోంది.

ఎక్కువ సార్లు నడిచే వెళ్లుతున్నా : విక్రమ్కుమార్, శెట్టిపల్లి, తిరుపతి

నేను తిరుపతి సమీపంలో నివసిస్తూ, రోజూ పనికి తిరుపతి నగరానికి వస్తుంటాను. చిన్నషాపులో పని చేస్తాను, వారు ఇచ్చే జీతం ఎక్కువగా బండికి పెట్రోల్ పట్టాల్సిన పరిస్థితి. ఫైనాన్స్లో స్కూటర్ తీసుకున్నాను. ఇటు నెల నెల డ్యూ, మరో పక్క పెట్రోల్కు పెట్టలేక, ఒక్కోసారి బండి ఇంట్లోనే పెట్టి పనికి నడిచి వెళుతున్నాను. పెరిగిన ధరలను తగ్గించాలి.

పెట్రోల్ భారం భరించలేకున్నాం : ఆత్రేయ, చిరుద్యోగి, తిరుపతి

పెట్రోల్ ధరల భారాన్ని భరించలేకపోతున్నాం. రోజూ 10, 20 పైసలు పెంచుకుంటూనే పోతున్నారు. అరాకొర జీతాలతో బతుకుతున్న మేం ఎలా జీవించగలం. ఒక పక్క పెరిగిన నిత్యవసర ధరల వల్ల కుటుంబ అవసరాలకు సంపాదన చాలడంలేదు. పొదుపు సంఘాలు, బండి డ్యూలు కట్టాలి. పైగా ఆకాశాన్ని అంటేలా పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు. ప్రభుత్వాలు స్పందించి పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.

మా ఊరికి బస్సు లేదు : పెనుమూరు మునిక్రిష్ణ, లింగనపల్లి, పాకాల

నేను మా ఊరికి సమీపంలోని హోటల్లో పని చేస్తుంటాను. మా ఊరు నుంచి పని చేసే చోటికి 14 కిలోమీటర్లు. రోజు ఉదయం, సాయంత్రం బండిపైనే పనికి వెళ్లాలి. గతంలో ఉన్న బస్సు సర్వీసును ఎత్తేశారు. పనికెళ్లాలంటే బండే ఆధారం. పెరిగిన పెట్రోల్ ఛార్జీల వల్ల జీతం డబ్బులు చాలక ఇబ్బంది పడుతున్నాను.

విద్యతోనే అభివృద్ధి : మాజీ ఎంఎల్సి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

విద్యతోనే అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎంఎల్సి కత్తి నరసింహారెడ్డి అన్నారు. నగరపాలక ప్రాథమిక పాఠశాల ఎస్వీయూ క్యాంపస్ నందు పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్కు గట్టి పునాది ప్రాథమిక విద్యాభ్యాసమేనని అన్నారు. ప్రతి విద్యార్థీ క్రమశిక్షణతో, చక్కటి ప్రణాళికతో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలతో పాటు జీవిత పాఠాలను చక్కగా నేర్చుకోవాలన్నారు. లయన్స్క్లబ్ ప్రెసిడెంట్ బి.మునికృష్ణనాయుడు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎక్కువశాతం బయట జిల్లాలు, బయట ప్రాంతాల నుంచి వచ్చినవారేని అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి బతుకుదెరువు కోసం పేద కుటుంబాల పిల్లలు ఈ పాఠశాలలో చదువుతున్నా రన్నారు. ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ఉపాధ్యాయురాలు సరిత మాట్లాడుతూ చక్కగా పాఠాలను బోధించడంతో పాటు, విద్యార్థులకు క్రమశిక్షణ, మంచి అలవాట్లు, భక్తిభావం, సంస్కృతి సంప్రదాయాలను నేర్పిస్తూ విద్యాప్రమాణాల పెంపుకు కృషి చేస్తున్నామన్నారు. కత్తి నరసింహారెడ్డి తన సొంత నిధులతో విద్యా సామాగ్రిని ఉచితంగా అందించారు. ఎస్టియు నగర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్పర్సన్ సాయిప్రసన్న, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, తేజోవతి పాల్గొన్నారు.

యాంత్రీకరణతో లగేజీ డెలివరీ : టిటిడి ఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుమల శ్రీవారి దర్శనార్థం అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల ద్వారా నడిచి వెళ్లే భక్తుల లగేజీని మరింత సులభంగా తిరుమలలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో ఛాంబర్ లో బుధవారం ఆయన లగేజీ యాంత్రికరణ ద్వారా రవాణా, డెలివరీ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ రెండు నడక మార్గాల్లో భక్తులు భద్రపరిచిన లగేజి సామర్థ్యాన్ని పెంచేందుకు యాంత్రికరణను చేస్తూ త్వరితగతిన మరింత సులభంగా అందించాలన్నారు. తిరుమలలో భక్తులు లగేజి తీసుకోవడానికి అవసరమైన డెలివరీ కేంద్రాల సంఖ్య పెంచాలన్నారు. ప్రస్తుతం కంప్యూటర్ అప్లికేషన్ తో ప్రయోగాత్మకంగా పనిచేస్తున్న కేకేసి, సుపథం కేంద్రాల వద్ద రోజువారి లగేజీ డెలివరీల సంఖ్య, భక్తుల నుండి అభిప్రాయ సేకరణ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈవో లగేజీ కౌంటర్ల వద్ద డిపాజిట్, రవాణా, డెలివరీ తదితర అంశాలపై ఏర్పాటు చేసిన (పిపిటి) పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పరిశీలించి పలు సూచనలు, మార్పులు చేశారు. ఈ కార్యక్రమంలో సివిఎస్ఓ నరసింహ కిషోర్, సిఈ నాగేశ్వరరావు, ఎఫ్ ఏ అండ్ సి ఏ ఓ బాలాజీ, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేషశైలేంద్ర, జిఎం (రవాణా) శేషారెడ్డి, జిఎం (ఐటి) సందీప్ రెడ్డి, విజిఓ గిరిధర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-క్యాంపస్: తాళపత్ర గ్రంథాలు భద్రపరచడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించనున్న భవన నిర్మాణానికి బుధవారం అధికారులు స్థల పరిశీలన చేశారు. జేఈవో సదా భార్గవి ఆధ్వర్యంలో అధికారుల బందం వేద విశ్వవిద్యాలయంలో స్థలాన్ని పరిశీలించారు. పరిశోధన భవనం వెనుకవైపున ఉన్న ఖాళీ స్థలం ఈ భవన నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని ప్రాథమికంగా నిర్ణయించారు. పురావస్తు శాఖ, ఎస్వీ యూనివర్సిటీ వద్ద ఉన్న పురాతన తాళ పత్ర గ్రంథాలను డిజిటలైజ్ చేసి భావితరాలకు అందుబాటులో ఉంచాలని టీటీడీ మ్యాన్ స్క్రిప్ట్స్ ప్రాజెక్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. స్కాన్ చేసిన తాళ పత్రాలను మరో 500 సంవత్సరాలు గడచినా చెక్కు చెదరకుండా ఉండేలా భద్రపరచడానికి టీటీడీ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా సనాతన జీవన ట్రస్ట్ ఈ భవన నిర్మాణానికి ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులు స్థల పరిశీలన జరిపారు. కార్యక్రమంలో వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్టేట్ విభాగం ఓఎస్డీ మల్లిఖార్జున, వర్సిటీ రిజిస్ట్రార్ రాధేశ్యాం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని రణధీరపురం గ్రామపంచాయతీలో బుధవారం స్థానిక వైసీపీ నాయకులు తుంటి సుధాయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ, చంద్రగిరి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రణధీరపురం గ్రామపంచాయతీ ఇన్‌ఛార్జ్ పిఎం లక్ష్మీనారాయణ, తుంటి సుధాయాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆదేశానుసారం పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దష్టిలో ఉంచుకొని స్థానికుల ఉపశమనం కోసం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంగళం వైసిపి డివిజన్ అధ్యక్షులు ప్రళయకావేరి నారాయణరెడ్డి, తిరుచానూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిలమంద హరికష్ణ, తిరుమల నగర్ పంచాయతీ వైసిపి ఇన్‌ఛార్జ్ శివశంకర్ రాజు, జేపీ, రజక్, మంగళం పంచాయతీ ఉపసర్పంచ్ బైరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని కోనేటిమిట్ట సెంటర్ వద్ద పేటేటి సత్యం నాయుడు జ్ఞాపకార్థం ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సాయి సత్సంగ నిలయం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ పేటేటి కుటుంబం సేవకు మారుపేరని, కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. యువకుడు పేటేటి చంద్రనీల్ అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఇంద్ర నీల్, చైతన్య, నాగరాజు, యోగి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతా: నాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళం ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లి పోరాడుతానని చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని స్పష్టం చేశారు. బుధవారం మంగళం పరిధిలోని రణధీరపురం గ్రామ పంచాయతీలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, జీడి నెల్లూరు నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ భీమినేని చిట్టిబాబు, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ ఇన్‌ఛార్జ్ ఈశ్వరయ్య, తిరుమలనగర్, మంగళం, సప్తగిరి కాలనీ, రణధీరపురం గ్రామపంచాయతీ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కనీస వేతనం రోజుకి రూ.750 ఇవ్వాలి

ప్రజాశక్తి-క్యాంపస్: అగ్రికల్చర్ యూనివర్సిటీ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ వారి సమస్యను పరిష్కరించాలని బుధవారం తిరుపతి ఎంపీ గురుమూర్తికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు వరలక్ష్మి మాట్లాడుతూ కాంట్రాక్ట్ లేబర్ కార్మికులు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ కనీసం వేతనం ఇవ్వడం లేదన్నారు. ఒకరోజు వేతనం రూ.340 ఇస్తున్నారు, కానీ లేబర్ యాక్ట్ ప్రకారం రూ.750 ఇవ్వాలని చట్టం చెబుతున్నప్పటికీ వాటిని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో తతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కోటక్ మహేంద్ర ఇన్సూరెన్స్ కంపెనీలో క్యాంపస్ నియామకాలలో తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ టి.నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు, అధ్యాపకుల సహకారంతో కోటక్ మహేంద్ర ఇన్సూరెన్స్ కంపెనీ నియామకాలు క్యాంపస్‌లో చేపట్టినట్లు తెలిపారు. ఇందులో విద్యార్థులు అధ్యాపకుల సహకారంతో క్యాంపస్ నియామకాలలో తమ ప్రతిభను చాటి ఉద్యోగాలు సంపాదించారని అన్నారు. ఆర్ట్స్ కళాశాల తతీయ సంవత్సరం డిగ్రీ విద్యార్థులు హరిప్రసాద్, సతీష్, గణేష్, లేపాక్షి, ముజాహిద్ ఖాన్ ఈ క్యాంపస్ నియామకాల్లో కోటక్ మహేంద్ర ఇన్సూరెన్స్ కంపెనీలో ప్లేస్‌మెంట్ సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారులు మోహన్ మూర్తి, డాక్టర్ మార్కండేయన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా పుట్టా నారాయణ

ప్రజాశక్తి-కోట: మండలంలోని చిట్టేడు పీఏసీఎస్ చైర్ పర్సన్‌గా పుట్టా నారాయణ, ఫస్ట్ పర్సన్‌గా పచ్చా శివరామ నాయుడులు నియమితులయ్యారు. ఈ మేరకు చిట్టేడు పీఏసీఎస్ సీఈఓ రామారావు తమకు నియామక ఉత్తర్వులు అందజేసినట్టు వారు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ, శివరామ నాయుడులను కోట మండల జడ్పీటీసీ దాసరి కోటయ్య, వైసీపీ నాయకులు చేవూరు నాగేశ్వర రావు, చిట్టేటి ఉపేంద్ర, మస్తానయ్య, తూపిలి నాగరాజులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లక్ష్యాలపై అలసత్వం వద్దు: కలెక్టర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గృహ నిర్మాణ లక్ష్యాలపై అలసత్వం వద్దనీ, ఉదాసీనతగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. నవరత్నాలు–పేదలందరికీ ఇల్లు కార్యక్రమ పురోగతిపై స్థానిక ఈటీసీ కేంద్రంలో బుధవారం కలెక్టర్ శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో సమావేశమయ్యారు. శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో మంజూరైన 16596 గహాలలో వివిధ దశలలో ఉన్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని, సామూహిక గృహ ప్రవేశాలకు వాటిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంతవరకు 5140 పూర్తి అయినవాటితో పాటు రూఫ్ స్థాయిలో ఉన్న 2159, 1250 పై కప్పు స్థాయిలో ఉన్న వాటిని పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గడప గడపకూ మనప్రభుత్వంలో నిరసన

ప్రజాశక్తి - కెవిబిపురం: మండలంలోని రాయపేడు పంచాయతీకి కేటాయించిన సచివాలయం నిర్మాణం, రైతు భరోసా భవన నిర్మాణం, గోడౌన్, గ్రంథాలయ భవనాలు నిర్మించకుండా కేవలం పునాదులతోనే నాలుగేళ్లుగా కాలయాపన చేసిన వైసిపి నాయకులను సిపిఎం, టిడిపి సంయుక్త ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా వచ్చిన వైసిపి నాయకులకు చేదు అనుభవం ఎదురయ్యింది. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ మాట్లాడుతూ వైసిపి నాయకుల నిర్లక్ష్యం కారణంగా గడిచిన నాలుగేళ్లలో భవనాలు పునాదులకే పరిమితమయ్యాయన్నారు. మండల నాయకత్వాన్ని, ఎంఎల్‌ఎను అనేకమార్లు సంప్రదించినా పట్టించుకోలేదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా, ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి చేయకుండా ఏ మొహం పెట్టుకుని ఓటు అడుగుతారని ప్రశ్నించారు. సచివాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం రాయపేడు గ్రామంలో ఎంఎల్ఎ ఆదిమూలంను నిలదీశారు. ఆరు నెలల్లో సచివాలయ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని ఎంఎల్ఎ ఆదిమూలం హామీ ఇచ్చారు. రాయపేడుకు చెందిన వైఎస్ఆర్‌సిపి లీడర్ ప్రభాకర్ కుమారుడు హేమంత్‌కుమార్ దౌర్జన్యంగా వృద్ధుడైన ఎర్రగొల్ల చెంచయ్యను దారుణంగా కొట్టి కాలు విరగ్గొట్టాడని, అయితే ఇంతవరకూ పోలీసులు కేసు నమోదు చేయాలేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనకారులు శాంతించాలని ఎస్ఐ సునీల్‌కుమార్ పదేపదే కోరడంతో ఆందోళన విరమించారు. రాయపేడు సర్పంచి బాలాజీ, మాజీ ఎంపిపి సుబ్రమణ్యం, ఉపసర్పంచి గురునాథం, నాయకులు రఘు, నాగూర్ రవి, లోకనాథం, మునికుమార్ పాల్గొన్నారు.

రాయపేడులో ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలంకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య, ఎంపిపి మునిలక్ష్మి నందకుమార్, వైస్ ఎంపిపి సరస్వతి శ్రీనుయాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థినులు సేవా భావాన్ని అలవరచుకోవాలి

ప్రజాశక్తి-క్యాంపస్: విద్యార్థినులు సేవా భావాన్ని అలవరచుకోవాలని తెలుగు అధ్యయన శాఖ సహాయాచార్యులు వై. సుభాషిణి పిలుపునిచ్చారు. బుధవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వావిద్యాలయం, తిరుపతి ఎన్ఎస్ఎస్ యూనిట్ 15 దత్తగ్రామమైన దుర్గసముద్రంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మూడవరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులతో, విద్యార్థినీ విద్యార్థులతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ సహాయాచార్యులు వై.సుభాషిణి పాల్గొన్నారు. అనంతరం సుభాషిణి మాట్లాడుతూ ఏ స్థాయికి ఎదిగినా మాతభాష గొప్పదనాన్ని, మాతభాషను మరువకూడదని చెప్పారు. తదనంతరం మూడవ తరగతి నుంచి తొమ్మిదవ విద్యార్థినీ విద్యార్థులకు 'భారతదేశ ప్రగతికి యువత పాత్ర' అనే అంశం మీద వక్తత్వ పోటీ నిర్వహించి, గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ యూనిట్ 15 ప్రోగ్రామ్ అధికారి డి.యువశ్రీ, ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు గోపాల కష్ణారెడ్డి, ఈసీఈ వాలంటీర్లు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి: సివిల్ జడ్జి

ప్రజాశక్తి-గూడూరు: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి జానీ బాష పేర్కొన్నారు. బుధవారం స్థానిక రెండో పట్టణ పరిధిలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, హాస్టల్ వార్డెన్ గ్లోరీ, న్యాయవాది మహబూబ్ బాషా, పిఎల్‌వి రామ సుబ్బయ్య, పోలీసు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని చిత్తూరు పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్ నందు జోన్ 4 సంబంధించిన చిత్తూరు, తిరుపతి, రాజంపేట, నెల్లూరు, ప్రకాశం పార్లమెంట్ పరిధిలోని 35 నియోజకవర్గాల వివిధ కులసంఘాల ప్రతినిధులతో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జనసేన, ఆమ్ ఆద్మీ, సిపిఎం, సిపిఐ, బిజెపి ప్రతినిధులు, వివిధ కార్మిక సంఘాలు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చంనాయుడు, రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకష్ణుడు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, బీద రవిచంద్ర యాదవ్ తదితరులు పాల్గొని సుదీర్ఘంగా బీసీల సమస్యలపై చర్చించారు. సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల సాధికార కమిటీ కన్వీనర్ ముని రాజా, జిల్లా ముదిరాజ్ సాధికార కమిటీ కన్వీనర్ ఉమాపతిరావు, పుత్తూరు మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ యుగంధర్, పుత్తూరు పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు ఎలుమలై రెడ్డి, జిల్లా టిఎన్టియుసి సమన్వయ కార్యదర్శి పండారం మణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల పోరాట సమితికి జనసేన అండ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెరగాలన్నా, వికలాంగులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలన్నా, వికలాంగుల జాబ్ రోస్టర్ పాయింట్లు 10 లోపు జరగాలన్నా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధికార పీఠమెక్కాలని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. బుధవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 300 మందికి పసుపులేటి హరిప్రసాద్ భోజనాలు ఏర్పాటు చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితికి అన్ని సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రూరల్ మండలం పరమేశ్వర మంగళం పంచాయతీ పరిధిలోని కైలాసపురం, జై రానాపురం, ముట్టుగుంటి సత్రం, కూర్మన్ కండ్రిగ గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వారు పనిచేసే ప్రదేశంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సబ్ కమిటీ మెంబర్ డి.మహేష్ కోరారు. బుధవారం మహేష్ ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ వామపక్ష పార్టీలు 2005 లో గ్రామీణ ప్రాంతాల నిరుపేద యువకులు వలస నివారణ అరికట్టేందుకు చట్టాన్ని తీసుకువచ్చారని, ఆ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నీరు కార్చేందుకు చేస్తున్న ప్రయత్నం విరమించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న కూలీల బకాయిలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. జాబ్ కార్డులకు అతీతంగా పని కల్పించాలని ఒక రోజుకు రూ.600 ఇవ్వాలని, ప్రతి కూలికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గోపి, సురేష్ ,రమేష్ పాల్గొన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్నకు నివాళి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రాంత స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతిని బుధవారం గౌడ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలోని గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో రచన చూపిన పోరాట ప్రతిమను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని గౌడ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈశ్వరయ్య గౌడ్, వెంకటమునిబాబు గౌడ్, టి.పురుషోత్తం గౌడ్, పురుషోత్తం గౌడ్, మోహన్ గౌడ్, నారాయణ స్వామి గౌడ్ పాల్గొన్నారు.

ఆరోగ్య సదస్సుకు విశేష స్పందన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని రిపబ్లిక్ క్లబ్‌లో అరుణాచల ఆయుర్వేదిక్ నిలయం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహనా సదస్సుకు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన ఆర్థోపెడిక్ ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు ఈమని శ్రీనివాస రావు, మాస్టర్ ఆఫ్ వెల్నెస్ గురు మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంపులో సుమారు 200 మందికి ఉచితంగా బోన్ స్కానింగ్ నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రజినీకాంత్, తిరుపతి, దేవేందర్ కన్సల్టింగ్ బిబిఎన్. లలిత, రిపబ్లిక్ క్లబ్ అధ్యక్షులు సిద్ధులు, మురళి, సెక్రెటరీ కందల రూపేష్, కష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు భూములిచ్చి ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఓజిలి: భూ పంపిణీలో దళితులకు భూములు ఇచ్చి ఆదుకోవాలని రాజుపాలెం గ్రామానికి చెందిన దళితులు తహశీల్దార్ డి.లాజరస్‌కు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజుపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 42/1ఏ లో 5 ఎకరాలు , 42/1సి లో 7 ఎకరాల ప్రభుత్వ అనాధీన భూములు ఉన్నాయని, గ్రామంలో సమగ్ర విచారణ జరిపి భూములు లేని నిరుపేద దళితులను గుర్తించి దళితులందరికీ సమన్యాయం చేయాలని కోరారు. ఇదివరకే కొంతమంది భూమికోసం ప్రతిపాదనలు పెట్టి ఉన్నారని వారితో పాటు అందరికీ సమానంగా భూ పంపిణీ చేయాలని తహశీల్దార్‌ను వేడుకున్నారు.

పాఠశాలలో సరస్వతి పూజ

ప్రజాశక్తి-దొరవారిసత్రం: మండల పరిధిలోని నెలబల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో బుధవారం సరస్వతి పూజ చేసి అనంతరం పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంఈఓ మస్తానయ్య పాల్గొన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను, జగనన్న గోరుముద్ద రికార్డులను ఎంఈఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకి ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరుముద్ద మెనూప్రకారం అందించాలని లేకుంటే వారిపై చర్యలు తప్పవని నిర్వాహకులకు తెలిపారు. అనంతరం వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పతాంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం జరిగింది. శ్రీ సిటీ ఎస్ఐ అరుణ్ కుమార్ వివరాల మేరకు... శ్రీ సిటీ పరిధిలోని ఓమ్ని ఆటో అనే పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న పొన్నేరికి చెందిన బాబు అనే వ్యక్తి సూళ్లూరుపేటలోని గుడికి వెళ్లే క్రమంలో సిద్ధమగ్రహారంలోని అత్తవారింటికి వెళ్లి స్నానం చేసుకుని వెళ్ళమని భార్య చెప్పడంతో అక్కడికి వెళ్లకుండా మత్తేరి మిట్ట చెరువు వద్దకు స్నానానికి వెళ్ళగా ప్రమాదవశాత్తు నీటి మునిగి మరణించినట్లు తెలిపారు. మతుడికి భార్య, పిల్లలు ఉన్నట్లు చెప్పారు. మతదేహాన్ని పంచనామా నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉరివేసుకొని..

ప్రజాశక్తి-తిరుచానూరు: వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన దామినేడులో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు... దామినేడు ఇందిరమ్మ గహాలలో 21వ బ్లాక్‌లో నివాసం ఉంటున్న నిరంజన్ ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. నిరంజన్ తిరుమలలో వ్యాపారం చేసుకొని జీవించేవాడు. ఇతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఇతని మరణం పలు అనుమానాలకు దారి తీస్తోందని నిరంజన్ మిత్రుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తిరుచానూరు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

కుక్కల దాడిలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని రెడ్డిగుంట వీధిలో నివాసముంటున్న ఎంజి రవి చంద్రన్ (అంధుడు) తన విధులను నిర్వర్తించుకొని మంగళవారం రాత్రి శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల దేవాలయం దగ్గర వస్తుండగా కుక్కలు దాడి చేశాయి. దీంతో అతని కాలికి ఘట్లు పడ్డాయి. హుటాహుటిన సంస్థ యజమాని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. దీంతో రోడ్లమీద ప్రయాణించాలన్నా, వీధుల్లో రాత్రిపూట వెళ్లాలన్నా, పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టణంలో కుక్కలు గుంపులు గుంపులుగా చేరి చిన్న, పెద్ద తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మున్సిపాలిటీ అధికారులు మాత్రం గత మున్సిపల్ సమావేశంలోనే కుక్కలు, కోతులు, పట్టుటకు అజెండా పూర్తి అయిందని, త్వరలోనే కుక్కలు కోతులు పడుతామని హామీ ఇచ్చారు. కానీ పూర్తిగా విఫలం చెందారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

ప్రజాశక్తి-ఓజిలి: ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని స్థానిక వైసీపీ నాయకులు పేర్కొన్నారు. టిడిపి తిరుపతి పార్లమెంట్ జిల్లా కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి తమ స్థాయిని మించి ఎమ్మెల్యేపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు గుంటమడుగు రవీందర్ రాజు, గుంటమడుగు రఘురాం రాజులు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని వైసీపీ తిరుపతి జిల్లా కార్యదర్శులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, పాదర్తి హరినాథ్ రెడ్డి, ముమ్మడి సుబ్బారావు యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4 ఏళ్లుగా మండలంలో కోట్ల రూపాయలతో అభివద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను విమర్శించే అర్హత మీకు లేదన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సుబ్బానాయుడు, వెంకట సుబ్బరాజు, బట్ట అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వారపుసంతకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-సత్యవేడు: పట్టణంలో వారపు సంతకు పలువురు వైసీపీ నేతలు స్థలాన్ని పరిశీలించారు. బుధవారం ఆ పార్టీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బెల్ట్ రమేష్, సెంథిల్ కుమార్, పునీత్ కుమార్, ఈశ్వరయ్య, దయాలు నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎంపి రవి తదితరుల బందం సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ మునిరవికుమార్ వీఆర్వో ఇళయరాజా, సర్వేయర్ గిరితో కలిసి వ్యవసాయ శాఖ ఆత్మభవనానికి సమీపంలో ఖాళీగా ఉన్న స్థలాన్ని పరిశీలించారు. సర్వే నెంబరు 274, 349, 350లో ఖాళీగా ఉన్న స్థలాన్ని పరిశీలించి వారపు సంత నిర్వహించడానికి అనువైనదిగా గుర్తించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ సుశీల్ మాట్లాడుతూ దీనిపై కలెక్టర్ అనుమతులు రాగానే వారసంతను ఎంపిక చేసిన స్థలంలో ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ముస్లింల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వెంకటగిరి

ముస్లిం సోదరుల అభివృద్ధి తెలుగుదేశంపార్టీతోనే సాధ్యమౌవుతుందని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. బుధవారం జామియా మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పండుగకు పేద ముస్లిం సోదురులకు రంజాన్ తోఫాను అందజేశామన్నారు. వెంకటగిరి ముస్లిం స్మశాన వాటిక, ఈద్గాలోని సమస్యలను పరిష్కరించినట్లు తెలియజేశారు. ఈయన వెంట కెవికె ప్రసాద్ పాల్గొన్నారు.

IN THE COURT OF PRL JUNIOR CIVIL JUDGE - CUM - JUDICIAL FIRST CLASS MAGISTRATE , PUTTUR
O.S.No. 343 / 2022

Between:
K. N. Arumugam ......Plaintiff
AND
G. Sujatha and others .....Defendants

SUMMONS TO THE DEFENDANTS

D1: G. Sujatha, W/o Late, Gadhiraju Changal Raju, D2: G. Ramesh, S/o Late. Gadhiraju Changal Raju, D3: G. Kalpana, D/o Late. Gadhiraju Changal Raju, D4: G.Priya, D/o Late. Gadhiraju Changal Raju,

Defendants No.1 to 4 are residing at S.B.R.Puram village, Vadamalapeta Mandal, Tirupati District.,
Now residing at Door No.18-7-1B, Plot No.118, Block -C, Satyam Meadows Apartments, Khadi Colony, Opp: Sivashakthi Kalyana Mandapam, Tirupati town and post, Tirupati Urban Mandal, Tirupathi Dist., A.P.,

Please take Summons that the Plaintiff filed the suit for recovery of promissory note debt in the above Hon,ble court against you and the above suit is posted to 01-05-2023 for your appearance. So, Please to be attend on 01-05-2023 at 10.30 A.M. before the above Hon,ble court either in person or through your advocate, failing which the matter will be decided exparte against you on your absence.

This is the order of the above Hon'ble court
Sd/-
N. MURUGESHAN REDDY, B.A., B.L.,
ADVOCATE, PUTTUR

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! నా క్లయింట్స్ 1) లేట్ సి.క్రిష్ణమ నాయుడు గారి కుమారుడు సి.కేశవులు నాయుడు 2) సి.కేశవులు నాయుడు గారి భార్య వి.హరిప్రియ ఇరువురి నివాసం కమ్మపల్లి గ్రామం, కె.కె.వి.పురం పోస్ట్, రామచంద్రాపురం మండలం, శ్రీ బాలాజి జిల్లా, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ అనువారు క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని శ్రీ బాలాజి జిల్లా, తిరుపతి, పుత్తూరు మండలం, పరమేశ్వర మంగళం పోస్ట్, బత్తలవారి కండ్రిగ గ్రామములో నివాసముండు లేట్ బత్తల దొరస్వామి నాయుడు గారి కుమారుడైన బత్తల బాబునాయుడుకు వారి తండ్రి ద్వారా వారసత్వముగా చెందిన క్రింది షెడ్యూలు ఆస్థిని కొనుగోలు చేయుటకు సమ్మతించినారు. కావున సదరు షెడ్యూలు ఆస్తిపై ఎవ్వరికైనను ఏలాంటి అభ్యంతరములు ఉన్న యెడల సదరు ప్రకటన వెలుపడిన 7 రోజులు (వారందినములలో) లోపల పై కొనుగోలుదారులకు గాని లేదా క్రింద కనబరచిన చిరునామాకు గాని మీ యొక్క అభ్యంతరములు తెలియజేయవలసినదిగా కోరడమైనది. ఆ తరువాత వచ్చు అభ్యంతరములు స్వీకరించబడవు.

ఆస్తి షెడ్యూలు: శ్రీ బాలాజి జిల్లా, తిరుపతి రూరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు, తిరుపతి సబ్.డి., రామచంద్రాపురం మండలం, కమ్మపల్లి గ్రామ లెక్క దాఖలా సర్వే నం.40/3బి గ్రామకంఠం, హద్దులు వివరములు: **తూర్పు:** సందు వీధి, **పడమర:** రాజ వీధి, **ఉత్తరం:** ఆరి క్రిష్ణమ నాయుడు, ఆరి.సుధాకర్ నాయుడు, ఆరి భాస్కర్ నాయుడు గార్ల ఇల్లు, **దక్షిణం:** బొల్లిపల్లి రాజమ్మ, లేట్ బొల్లిపల్లి తిప్పానాయుడు భార్య మంగమ్మ, లేట్ ఆరి వెంకటప్పనాయుడు గార్ల ఖాళీ స్థలం. ఈ మధ్య కొలతలు 1: తూ–ప: అ.54కు మీ. 16.470 ఉ–ద: అ॥ 36కు మీ. 10.980 చ.అ. 1944 లేక 216 చ.గ., 2వ కొలత: తూ–ప: అ॥ 58 1/2కు మీ. 17.845 ఉ–ద: అ॥ 36కు మీ. 10.980 చ.అ. 2106 లేక చ.గ. 234 మొత్తం 450 చ.గ.లు గల జాగా పూరా.

కె.రమేష్ బాబు, B.Com., LL.B, అడ్వకేట్
నెం. 18–38–ఎస్2–73 (పాత 18–8–17ఎ), మధురా నగర్, తిరుపతి–517501. సెల్: 9440095932, 9160021667, ఫోన్: 0877–2259889, email: krb.advocate@gmail.com